www.aksharadarbar.com

శనివారం 17, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :165 | పేజీలు : 04 | వెల : 05

రేపు 4కే రన్..

- మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పరుగు..
- వరంగల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహణ
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

02

వైద్యురాలిపై లైంగికదాడి హేయం

- మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్
- మడికొండ చౌరస్తాలో రాస్తారోకో

02

భగ్గుమన్న ఓరుగల్లు

జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి దాడికి వ్యతిరేకంగా నిరసనలు

04

హన్మకొండలో కీర్తి సురేష్ సందడి

నక్కలగుట్టలో జోస్ అలుక్కాస్ షోరూం ప్రారంభోత్సవం

04

రేపు పొంగులేటి రాక..

పరకాల, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో మంత్రి పర్యటన

02

హే బాలాజీ !

- ఏందీ అమానవీయ పరిస్థితి !
- దేశం గొంతెత్తిన వేళ కాసులకోసం కక్కుర్తి
- ట్రైనీ డాక్టర్ మృతిపై దేశవ్యాప్తంగా
- 24 గంటల బంద్ పాటించిన దవాఖానలు
- కాటారంలో సంఘీభావం ప్రకటించని ప్రైవేట్ హాస్పిటళ్లు
- సాటి వైద్యురాలికి సానుభూతి చూపని వైనం
- మానవత్వం మరిచి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న యాజమాన్యాలు
- బంద్ పాటించని దవాఖానలపై వైద్య సంఘాల సీరియస్

కాటారం లోని బాలాజీ హాస్పిటల్‌లో రోగులకు ఓపీ చూస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

కోల్ కతాలోని ఆర్ జీకర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ ను దారుణంగా అత్యాచారం చేసి చంపేసిన అమానవీయ ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. ఈ అమానుష ఘటన యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. అన్ని రాష్ట్రాల్లోనూ పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. స్వచ్ఛందంగా ప్రజలు, వైద్యులు, వైద్య సిబ్బంది రోడ్ల మీదకు వచ్చి తమ గొంతును వినిపిస్తుండగా మరికొందరు సామాజిక మాధ్యమాల్లో నిరసనలు తెలుపుతున్నారు. సంచలనం సృష్టించిన ఈ ఘటనపై ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ శనివారం 24 గంటల బంద్ కు పిలుపునిచ్చింది. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని మెయిన్ సెంటర్‌లో ఉండే ఓ ప్రైవేట్ హాస్పిటల్ యజమాని మాత్రం మానవత్వాన్ని మరిచాడు

02

దేశవ్యాప్తంగా బంద్ పాటిస్తున్నప్పటికీ తనకేం పట్టనట్లుగా హాస్పిటల్ ను ఓపెన్ చేసి కాసుల కోసం కక్కుర్తి పడ్డాడు. సాటి వైద్యురాలికి సానుభూతి చూపించాల్సిన హాస్పిటల్ యజమాని సామాజిక మానవత్వాన్ని మరిచి బంద్ పాటించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కాటారం మండల ప్రజలు హే బాలాజీ..! ఏంటీ అమానవీయ పరిస్థితి అంటూ చర్చించుకుంటున్నారు.

- అక్షరదర్బార్, కాటారం

పోడు భూములపై ఫోకస్

- దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలి
- ఉన్నతాధికారులతో మంత్రులు సీతక్క, సురేఖ సమీక్ష

04

పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి సీతక్కతో కలిసి పోడు భూములపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

- అక్షరదర్బార్, హైదరాబాద్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

హే బాలాజీ !

ఏంటీ అమానవీయ పరిస్థితి !

- దేశం గొంతెత్తిన వేళ కాసులకోసం కక్కుర్తి
- ట్రైనీ డాక్టర్ మృతిపై దేశవ్యాప్తంగా 24 గంటల బంద్ పాటించిన దవాఖానలు
- కాటారంలో సంఘీభావం ప్రకటించని ప్రైవేట్ హాస్పిటల్లు
- సాటి వైద్యురాలికి సానుభూతి చూపని వైనం
- మానవత్వం మరిచి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న యాజమాన్యాలు
- బంద్ పాటించని దవాఖానాలపై వైద్య సంఘాల సీరియస్

అక్షరదర్బార్, కాటారం : కోల్‌కతాలోని ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌ను దారుణంగా అత్యాచారం చేసి చంపేసిన అమానవీయ ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. ఈ అమానుష ఘటన యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. అన్ని రాష్ట్రాల్లోనూ పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. స్వచ్ఛంగా ప్రజలు, వైద్యులు, వైద్య సిబ్బంది రోడ్ల మీదకు వచ్చి తమ గొంతును వినిపిస్తుండగా మరికొందరు సామాజిక మాధ్యమాల్లో నిరసనలు తెలుపుతున్నారు. సంచలనం సృష్టించిన ఈ ఘటనపై ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ శనివారం 24 గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని మెయిన్ సెంటర్‌లో ఉండే ఓ ప్రైవేట్ హాస్పిటల్ యజమాని మాత్రం మానవత్వాన్ని మరిచాడు. దేశవ్యాప్తంగా బంద్ పాటిస్తున్నప్పటికీ తనకేం పట్టనట్లుగా హాస్పిటల్‌ను ఓపెన్ చేసి కాసుల కోసం కక్కుర్తి పడ్డాడు. సాటి వైద్యురాలికి సానుభూతి చూపించాల్సిన హాస్పిటల్ యజమాని సామాజిక మానవత్వాన్ని మరిచి బంద్ పాటించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కాటారం మండల ప్రజలు హే బాలాజీ..! ఏంటీ అమానవీయ పరిస్థితి అంటూ చర్చించుకుంటున్నారు.

- కాసుల కోసం కక్కుర్తి

ట్రైనీ డాక్టర్ మృతి పట్ల శనివారం ఓవైపు దేశం సానుభూతి చూపిస్తూ గొంతెత్తుతుండగా కాసులకు కక్కుర్తి పడిన కాటారంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ మాత్రం బంద్ పాటించకుండా యథావిధిగా రోగులపై నిలువు దోపిడీకి పాల్పడ్డాయి. మండలకేంద్రంలోని కొన్ని దవాఖానలు స్వచ్ఛందంగా బంద్ పాటించి తమ నిరసన తెలపగాచ దేవతల పేరుతో నడుస్తున్న కొన్ని హాస్పిటల్స్ మాత్రం రాక్షసుల వలే వ్యవహరిస్తూ వైద్య వ్యవస్థకు కళంకం తెచ్చాయి. ప్రధాన రహదారి కేంద్రంగానే దేశ వ్యాప్త బంద్ పిలుపును తుంగలో తొక్కుతూ రోగులపై తనకున్న ధనార్జన వ్యక్తిత్వాన్ని చాటుకుంటున్నారు. ఎమర్జెన్సీ కేసులు టేకోవర్ చేసి ట్రీట్మెంట్ చేసిన పర్లేదు కానీ ఓపీ సేవలు చూడడమేంటని ఓవైపు ప్రజలు

కాటారంలోని బాలాజీ హాస్పిటల్ లో రోగులకు ఓపీ చూస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

విమర్శలు గుప్పిస్తున్నారు. కాటారం మెయిన్ సెంటర్ లోని ఓ హాస్పిటల్ ముందు షటర్‌ను మూసేసి ఓపీ పేషంట్స్‌ను లోపలికి పంపిస్తూ మెడిసిన్స్ ఇచ్చి బహిరంగంగానే పంపించడం గమనార్హం. ఇక పోలిస్‌స్టేషన్ ప్రాంతంలోని ఓ రెండు దవాఖానలు బహిరంగంగానే ఓపెన్ చేసి పేషంట్స్‌కు ఓపీ చూశారు.

వైద్య సంఘాల సీరియస్

దేశ వ్యాప్త బంద్‌కు సంఘీభావం ప్రకటించని కాటారం లోని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలపై జిల్లా వైద్య సంఘాలు సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఓ వైపు కాటారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది స్వచ్ఛందంగా బంద్ పాటించి ఫ్లకార్డులు ప్రదర్శించగా ప్రైవేట్ హాస్పిటల్స్ కనీసం నిరసనలు తెలపకపోగా యథేచ్ఛగా హాస్పిటల్స్ తెరిచే ఉంచి ఓపీ సేవలు అందించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు అసోసియేషన్ ఉండకపోవడంతోనే ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా కాటారం లోని పరిస్థితి నెలకొన్నదని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా ప్రైవేట్ హాస్పిటల్స్ యజమానులు సమాజంలో తమ బాధ్యతలను నిర్వహించకపోగా ధన దాహంతో వ్యవహరించడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ఏదేమైనా కాటారంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాటారం పీహెచ్‌సీ ముందు ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు, సిబ్బంది

జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

వైద్యురాలిపై లైంగికదాడి హేయమైన చర్య

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్
- మడికొండ చౌరస్తాలో రాస్తారోకో

అక్షరదర్బార్, హన్మకొండ : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తా లోని వైద్య కళాశాల జూనియర్ వైద్యురాలిపై అత్యాచార ఘటన బాధాకరమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సమాజంలో ప్రజలను కాపాడే గొప్ప వృత్తి వైద్య వృత్తి అని, వైద్యులను దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి మనదన్నారు. వైద్యురాలిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ మడికొండ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపాయి. ఈసందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. వైద్యులపై దాడులు సమాజానికి ప్రమాదకరం అన్నారు. అత్యాచార నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న వైద్యులు, సిబ్బంది కి మద్దతు తెలుపుతున్నామన్నారు. కోల్‌కత్తా డాక్టర్‌పై జరిగిన ఘటన పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. వైద్యులకు, సిబ్బందికి రక్షణ కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాధికారెడ్డి, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, రాజు నాయక్, మాజీ కార్పొరేటర్లు నార్లగిరి రమేష్, జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, నరేడ్ల శ్రీధర్, రఘు, గబ్బెట శ్రీనివాస్, బుద్దె వెంకన్న, రమేష్, రామ్మూర్తి, గండు అశోక్ యాదవ్, విద్యార్థి నాయకులు వీరస్వామి, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు 4కే రన్..

- మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పరుగు..
- వరంగల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహణ
- సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న 4కె రన్‌లో యువత, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరంగా వరంగల్ అభివృద్ధి చెందుతోందన్నారు. ట్రై సిటీ పరిధిలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మత్తు పదార్థాలు నిర్మూలించి, మత్తు పదార్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం 18వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు వరంగల్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి 4కె పరుగును ప్రారంభించనున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలను సమూలంగా నాశనం చేసే లక్ష్యంగా వివిధ కళాశాలు, పాఠాశాలు చెందిన విద్యార్థులు, యువత ఈ 4కె రన్‌లో ఉత్సాహం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పరుగులో మొదటి బహుమతిగా రూ. 5 వేలు, రెండో బహుమతి మూడు వేలు, మూడో బహుమతిగా రెండు వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పరుగులో జాతీయస్థాయి క్రీడాకారులతో పాటు, తెలంగాణకు చెందిన ప్రముఖులు, కళాకారులు పాల్గొంటారని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

భక్తులతో కాళేశ్వరం కిటకిట..

అక్షర దర్బార్, మహాదేవపూర్: దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం పుణ్యక్షేత్రం శనివారం భక్తుల తాకిడీతో కిటకిటలాడింది. శ్రావణమాసం శని త్రయోదశి కావటంతో సుదీర్ఘ ప్రాంతాల నుంచి భక్తులు ఉదయం నుండే గోదావరి స్నానాల ఆచరించి గోదావరి మాతకు పూజలు చేశారు. అనంతరం ప్రధాన ఆలయంలో నవగ్రహాలకు శని పూజలు చేసి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి అభిషేకం చేసి దర్శించుకున్నారు.

రేపు మంత్రి పొంగులేటి రాక..

- పరకాల, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో మంత్రి పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- అధికారులతో సమీక్ష సమావేశం

అక్షరదర్బార్, హన్మకొండ: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రేపు (ఆదివారం) పరకాల, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పర్యటించన ◌న్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈమేరకు శనివారం టూర్ షెడ్యూల్ ఖరారైంది. 18న ఉదయం బేగంపేట నుంచి హెలీక్యాప్టర్‌లో నేరుగా పరకాలకు చేరుకుంటారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. అమృత్ 2.0 పథకాన్ని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం పరకాల మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించనున్నారు. తర్వాత రోడ్డు మార్గాన గీసుగొండకు చేరుకుని అక్కడ ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం వరంగల్‌లోని ఉర్సు గుట్టకు చేరుకుంటారు. ఇక్కడ కూడా ప్రైవేట్ కార్యక్రమాలకు మంత్రి హాజరవుతారు. సాయంత్రం ఖిలా వరంగల్ నుంచి హెలీక్యాప్టర్‌లో తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. కాగా మంత్రి పర్యటన నేపథ్యంలో వరంగల్, హన్మకొండ జిల్లాల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

కలకత్తా నిందితులను కఠినంగా శిక్షించాలి

తొర్రూరులో నల్లబ్యాడ్జీలు ధరించి వైద్యుల నిరసన

అక్షర దర్బార్,తొర్రూరు: పశ్చిమ బెంగాల్ లో వైద్యురాలిపై లైంగికదాడి చేసి హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది శనివారం డివిజన్ కేంద్రంలో నిరసన తెలిపారు. ప్రైవేటు వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ, ఏరియా ఆసుపత్రి వైద్యులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ...రక్షణ లేకుండా వైద్య సేవలు అందించాలంటే భయాందోళనకు గురికావాల్సి వస్తుందన్నారు. వైద్యులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు పార్లమెంటులో చర్చించి ప్రత్యేక చట్టం రూపొందించాలని కోరారు. నిరసనలో వైద్యులు జ్వలిత, మీరాజ్, రమేష్ శంకర్, నందన, చైతన్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహాదేవపూర్ లో వైద్యుల నిరసన

మహాదేవపూర్ లో వైద్యుల నిరసన

అక్షర దర్బార్, మహాదేవపూర్: జూనియర్ డాక్టర్ పై రేప్, హత్య ఘటనకు నిరసనగా మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రి వైద్యులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ప్రజలను కాపాడే వైద్యులకే రక్షణ కరువైందని వెంటనే దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డ్యూటీ డాక్టర్ విద్యావతి , హెడ్ నర్స్ లు వినయ కుమారి, బాలామణి, ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ పాల్గొన్నారు.

మానవజాతి తలదించుకునేలా కలకత్తా ఘటన

నర్సంపేటలో నినాదాలు చేస్తున్న అంగన్ వాడీలు

అక్షర దర్బార్, నర్సంపేట: కలకత్తా లో జరిగిన వైద్య విద్యార్థిని ఘటన మానవజాతి తలదించుకునేలా ఉన్నదని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి పేర్కొన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఒకరోజు వైద్య సేవలు బందుకు నర్సంపేట ఐఎంఏ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ఐసిడిఎస్ సంఘీభావం తెలిపారు. దోషులను వెంటనే శిక్షించాలని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నర్సంపేట అంగన్వాడి సూపర్ వైజర్ రమాదేవి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, వైద్యులు భారతి, సునీత, అమల, ఉజ్వల, గొర్రె రాధ, బత్తిని శిరీష, ధనలక్ష్మి , సబిత, పద్మ, వాణి, సరోజన, సునీత, కొమురమ్మ, హైమావతి పాల్గొన్నారు.

బాధిత కుటుబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

నర్సంపేట, అక్షర దర్బార్: ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన ఘటన నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని మదన్నపేట గ్రామానికి చెందిన గొర్రె శారద కుమారులు అజయ్, విజయ్ కి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ కోరారు. బాధిత కుటుంబాన్ని ఆయన మెపా నాయకులతో కలిసి పరామర్శించారు.

కన్న కొడుకే బతుకనిస్తలేడు

బోరన విలపిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు

అక్షర దర్బార్, భూపాలపల్లి : మహా ముత్తారం మండలం కిష్టాపూర్ గ్రామంలో రాంశెట్టి రాయమల్లు, వీరక్క వృద్ధ దంపతులకు ఇద్దరు కొడుకులు పెద్ద కొడుకు రాంశెట్టి రమేష్, చిన్న కొడుకు రాంశెట్టి సదానందం.. ఈ కుటుంబంలో రాయమల్లు తల్లి పోచక్క(105) కూడా కొడుకుతోనే ఉంటుంది...కాగా ఈ కుటుంబానికి 4.50ఎకరాల భూమి ఉండగా రమేష్, సదానందంకు చెరో 1.50 ఎకరాలు పించి ఇవ్వగా, మిగులు భూమి తల్లిదండ్రులె సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా తల్లిదండ్రులు సాగు చేసుకుంటున్న భూమిపై కన్నేసిన పెద్ద కొడుకు రాంశెట్టి రమేష్ అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల అండతో తల్లిదండ్రుల చెంత ఉన్న 1.5ఎకరాల భూమిని లాక్కోవడానికి వృద్ధులని నానారకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. దీనిపై పలుమార్లు తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

అన్నదానం చేస్తున్న ముద్దం విక్రమ్ రెడ్డి

ఆదర్శనీయుడు కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి

ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ముద్దం విక్రమ్ రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి ఆదర్శనీయుడని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ముద్దం విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమం శనివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, స్థానికులు విక్రమ్, కార్తీక్ రెడ్డి, విజయ్ రెడ్డి, అరవింద్ రెడ్డి, గిరి, వెంకట్ రెడ్డి, గుండా సురేష్, ఉపేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, రాజు యాదవ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యనందించాలి

మాట్లాడుతున్న మంద సురేష్

అక్షర దర్బార్, పరకాల : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జర్నలిస్టులకు అనేకమైన హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మడికొండ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబానికి అండగా ఉంటా..

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : ఆత్మకూరుకు చెందిన ఏరుకొండ రాజేష్ ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి మూడు రోజుల క్రితం మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వెంటనే రాజేష్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి భరోసాగా నిలిచారు. రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆదర్శ లో ముందస్తు రక్షాబంధన్

విద్యార్థులకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు

అక్షర దర్బార్ : కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో శనివారం ముందస్తుగా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీ వేడుకల్లో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ అన్నా చెల్లెలు,అక్క తమ్ముళ్లు ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ, తమకు రక్షణగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తండ్రిని చంపిన కేసులో కూతురు, అల్లుడికి రిమాండ్

మరో నలుగురికి..

అక్షర దర్బార్ భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణంలోని కామర్స్ కాలనీకి చెందిన బొమ్మన లచ్చిరెడ్డిపై ఈ నెల 12న తన కూతురు మహేశ్వరి అల్లుడు లక్ష్మారెడ్డి దాడి చేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వివరాలు వెల్లడించారు. లచ్చిరెడ్డి అలియాస్ మల్లేష్ తనకున్న ఆస్తిని తన పెద్ద బిడ్డ పేరున రాయించి ఇస్తానని పలుమార్లు అనడంతో చిన్న కూతురు మహేశ్వరి ఆమె భర్త కలిసి తండ్రిని చంపాలని నిర్ణయించి 12వ తేదీన ఆయనపై దాడి చేశారు. వీరికి శనిగరం ముత్తయ్య, కావ్వాల మహేష్, శనిగరపు రాజు, లింగాల కృష్ణ అనే వ్యక్తులు సహకరించారు. దీంతో సదరు వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నిరసన తెలుపుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భగ్గుమన్న ఓరుగల్లు..

జూనియర్ డాక్టర్ పై లైంగిక దాడికి వ్యతిరేకంగా నిరసనలు

అక్షదర్బార్, హన్మకొండ: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచార ఘటనను నిరసిస్తూ వరంగల్ లో ఐఎంఏ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంజీఎం ఎదురుగా గల ఐఎంఏ నుండి ఈ ర్యాలీ ఎంజీఎం సెంటర్ వరకు కొనసాగింది. జూనియర్ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లత్యాచార ఘటనను నిరసిస్తూ వైద్యుల సమ్మె నిర్వహించారు. దీంతో 24 గంటల పాటు ఓపీ సేవలు నిలిపివేశారు. ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ సర్వీసులు మినహా మిగిలిన వైద్య సేవలు బంద్ చేశారు.

భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ..

వైద్య విద్యార్థిపై లైంగికదాడిని నిరసిస్తూ భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమ అధ్యక్షతన కాళోజీ విగ్రహం దగ్గర నిరసన చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ.. దేశంలో మహిళలకు భద్రత కరువైందని ధ్వజమెత్తారు. వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగుల్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రాసమల్ల ధీన, మమత, అనిత, వీరలక్ష్మి , భూక్య స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై ధర్నా చేస్తున్న జాతీయ మహిళా సమాఖ్య సభ్యులు

సీపీఎం ఆధ్వర్యంలో..

కోల్‌కత్తాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్యచేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద హనుమకొండ జిల్లా కమిటీ నిరసన తెలిపారు. దుండగులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హనుమకొండ జిల్లా కమిటీ కార్యదర్శి బొట్ల చక్రపాణి, కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మామూనూర్ ఏసీపీ కార్యాలయం తనిఖీ..

- రికార్డులను పరిశీలించిన సీపీ
- కేసుల వివరాలపై ఆరా

అక్షర దర్బార్, వరంగల్ : మామూనూర్ పోలీస్ డివిజనల్ కార్యాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం మామూనూర్ ఏసీపీ కార్యాలయం చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ తిరుపతి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ డివిజనల్ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు పెండింగ్ కేసుల వివరాలు, నేరస్తుల అరెస్ట్, కేసుల దర్యాప్తు స్థితి గతులపై ఏసీపీని అడిగి తెలుసుకున్నారు. సీపీ మాట్లాడుతూ... పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు పోలీసులపై పెట్టిన నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయాలని. ముఖ్యంగా డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించాలని, త్వరగా బాధితులకు సహాయం అందించాలని సూచించారు. మామూనూర్, గీసుగొండ, ఏనుమాముల ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, బాబులాల్, రాఘవేందర్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రాజగోపాల్, సంగెం, పర్వతగిరి, ఐనవోలు ఎస్ఐలు నరేష్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాముసూరు ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన సీపీ

హన్మకొండలో కీర్తి సురేష్ సందడి

నక్కల గుట్టలో జోస్ అలుక్కాస్ షోరూం ప్రారంభోత్సవం

అక్షరదర్బార్, హన్మకొండ: సినీ నటి కీర్తి సురేష్ హన్మకొండలో సందడిచేశారు. నక్కలగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన జోస్ అలుక్కాస్ నగల షోరూంను లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. కాగా కీర్తి సురేష్‌ను చూసేందుకు జనం ఎగబడ్డారు. షోరూం వద్దకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరా వడంతో పోలీసులు కట్టడి చేశారు.

మహాదేవపూర్ లో బంద్ విజయవంతం

అక్షర దర్బార్,మహాదేవపూర్ : బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హింసాకాండకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం మహాదేవపూర్ లో బంద్ నిర్వహించారు. ఉదయం హిందూ ఐక్య వేదిక నాయకులు ర్యాలీ నిర్వహించారు. వ్యాపార, విద్యా సంస్థలు, హోటల్స్ స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు సీతక్క, సురేఖ

పోడు భూములపై ఫోకస్

- దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలి
- ఉన్నతాధికారులతో మంత్రులు సీతక్క, సురేఖ సమీక్ష

అక్షరదర్బార్, హైదరాబాద్ : పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి సీతక్కతో కలిసి పోడు భూములపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఈసందర్భంగా సురేఖ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తులు పట్టాలు లబ్ధిదారునికి చేరిన వివరాల అందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. సీతక్క మాట్లాడుతూ.. గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి సీతక్క ఆదేశించారు.